### పెరటి కోళ్ళకు వేయవలసిన టీకాలు :

| టీకా / వ్యాధి పేరు | వయసు | టీకా మోతాదు | టీకా వేయు ప్రదేశం |
|---|---|---|---|
| మారేక్స్ | ఒక రోజు | - | వదులుగా ఉన్న చర్మం క్రింద (మెడ భాగంలో) |
| కొక్కెర | 5 - 7 రోజులు | ఒక చుక్క | కంటిలో |
| గంబోరో | 14వ రోజు | ఒక చుక్క | కంటిలో |
| గంబోరో | 21వ రోజు | ఒక చుక్క | కంటిలో |
| కొక్కెర | 28వ రోజు | ఒక చుక్క | కంటిలో |
| అమ్మ తల్లి | 35వ రోజు | 0.2 మి.లీ | కండలో ఇంజక్షన్ ద్వారా (తొడ/ఛాతి భాగంలో) |
| కొక్కెర (R2B) | 56వ రోజు | 0.4 మి.లీ | కండలో ఇంజక్షన్ ద్వారా (తొడ/ఛాతి భాగంలో) |

### మార్కెటింగ్ :

రాజశ్రీ కోళ్లను ఫారాలలో సాంద్ర పద్ధతిలో ఎక్కువ సంఖ్యలో పెంచినపుడు శరీర బరువు 1.2 నుండి 1.4 గ్రాములు వచ్చిన నాటి నుండి మార్కెటింగ్ చేసిన యెడల దాణా ఖర్చును తగ్గించుకోవచ్చు మరియు ఇట్టి శరీర బరువు గల కోళ్లకు మార్కెట్లో డిమాండ్ ఎక్కువ. రైతులు కోళ్ల ఎక్కువ బరువు పెరుగట కొరకు చూడకుండా మార్కెటింగ్ బరువు వచ్చిన నాటి నుండి మార్కెటింగ్ ప్రారంభించవలెను. మార్కెటింగ్ కొరకు దళారులను, మధ్య వర్తులను ఆశ్రయించకుండా సమీప మార్కెట్లో మరియు స్థానికంగా స్వతహాగా మార్కెటింగ్ చేసిన యెడల ఎక్కువ లాభాలను పొందవచ్చు. సాద్యమైనంత వరకు కోళ్ళలో వయసు మళ్ళినపుడు దాణా వినియోగ సామర్థ్యం తక్కువ ఉండును. కనుక నాటు కోళ్లు 2 కిలో గ్రాముల కన్నా ఎక్కువ బరువు రాకుండా చూసుకోవాలి మరియు 2 కిలో గ్రాముల పైబడిన నాటు కోళ్లకు మార్కెట్లో ఆదరణ తక్కువ.

### ఒక రోజు వయస్సు గల కోడిపిల్లల కోసం:-

ఒక రోజు వయసు రాజశ్రీ కోడిపిల్లలు ఈ క్రింది చిరునామాలో లభించును. వీటి ఖరీదు ఒక్కోకోడి పిల్లకు రూ.25 (ప్రతి 80 పిల్లల పై రూ.40 ప్యాకింగ్ చార్జ్ అవును). ఫలదికరణ చెందిన ఒక్కో గుడ్డు ధర రూ.17. కోడి పిల్లలు కావలసిన వారు ముందుగా డబ్బు ఆన్‌లైన్‌లో చెల్లించ్చవలెను. లేదా officer-in-charge వారి పేరిట డిడి గాని నగదు రూపంలో చెల్లించ వచ్చును. డబ్బును ఆన్‌లైన్‌లో చెల్లించుటకు బ్యాంక్ పేరు SBI , రాజేంద్రనగర్, అకౌంట్ నెం:37441031568, IFSC CODE: SBIN0020074 ద్వారా చెల్లించవలెను.

**(అన్ని పని దినములలో ఉ॥ 9 గం॥ల నుండి సా॥ 4 గం॥ల వరకు)**





# పెరటి కోళ్ళ పెంపకంలో మెళకువలు




డా॥ ఎన్. రాజన్న

డా॥ జె.సాయి కిరణ్

డా॥ జె. శశాంక్


**కృషి విజ్ఞాన కేంద్రం**


పి.వి.నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వ విద్యాలయం, మమూనూర్, వరంగల్ జిల్లా

గ్రామీణ ప్రాంతాలలోని పెరటి అవరణలో సహజ సిద్ధంగా లభ్యమయ్యే ఆహారాన్ని (తృణ ధాన్యాలు, గడ్డి గింజలు, కీటకాలు, చెదలు, వానపాములు మొదలగునవి) పెరటి కోళ్లు తిని పోషకాలు దండిగా కలిగిన గుడ్లు మరియు మాంసం ఉత్పత్తి చేయగలవు. పెరటి కోళ్ల పెంపకం ద్వారా గ్రామీణ మరియు గిరిజన ప్రాంత ప్రజలలో నెలకొన్న పౌష్టికాహార లోపాన్నినివారించటమేకాక గుడ్లు మరియు కోళ్ళ అమ్మకం ద్వారా అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చును. గ్రామాలలో పెంచే నాటు కోళ్ళ ఉత్పత్తి తక్కువ కావున గ్రామీణ ప్రాంతాలలో తలసరి గుడ్లు మరియు మాంసం వినియోగంలోని అంతరాన్ని తగ్గించడం నాటు కోళ్ల పెంపకం ద్వారా సాధ్యపడదు. కావున ఈ సమస్యను అధిగమించుటకు పెరట్లో పెంచడానికి అనువుగా ఉండి ఎక్కువ గుడ్లను మరియు మాంసమును ఉత్పత్తి చేసే "రాజశ్రీ" అను మేలైన పెరటి కోడిని పి.వి.నర్సింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం అభివృద్ధి చేసింది.

## రాజశ్రీ కోళ్ళ ఆర్థిక ప్రయోజనకర లక్షణాలు :

| కారకం / లక్షణము | ఉత్పత్తి సామర్థ్యం |
|---|---|
| 8 వారాలకు శరీర బరువు | 450 - 500 గ్రాములు |
| 16 వారాలకు శరీర బరువు | 1100 - 1200 గ్రాములు |
| మొదటి గుడ్డు పెట్టేనాటికిఒ శరీర బరువు | 1500 గ్రాములు |
| మొదటి గుడ్డు పెట్టేనాటికి వయస్సు | 20 - 22 వారాలు |
| గుడ్ల ఉత్పత్తి ఒక సంవత్సరానికి | 150 - 160 |
| సరాసరి గుడ్డు బరువు | 50 గ్రాములు |
| మనుగడ సామర్థ్యం % (16 వారాలకు) | 97% |

## రాజశ్రీ కోళ్ల ప్రత్యేకత :

రాజశ్రీ కోళ్ళు మాంసానికి, గుడ్లకు ప్రసిద్ధి చెందినవి. వీటిని దేశవాళీ కోళ్ల మాదిరిగా ఆరుబయట పెరటిలో పెంచుకోవచ్చు. రాజశ్రీ కోళ్లు తక్కువ బరువు, పొడవైన కాళ్ళు కలిగి కుక్కలు, పిల్లులు, మరియు ముంగిస వంటి జంతువుల నుండి సులువుగా తప్పించుకోగలవు. ఇవి ముదరు ఎరుపు రంగులో ఉండి మధ్యస్థ శరీర పరిమాణం కలిగి ఉండుట వలన అచ్చు నాటు కోడిని పోలి ఉంటాయి. వీటికి రోగ నిరోధక శక్తి ఎక్కువ కావున గ్రామీణ వాతావరణంలో పెరటిలో సులభంగా పెంచుకొవచ్చును. రాజశ్రీ కోళ్ల పెరటిలో మరియు ఇంటి ఆవరణలో దొరికే కీటకాలు, ధాన్యపు గింజలు, గడ్డి, చెదలు మొదలగు వాటిని ఆహారంగా తీసుకొని రుచికరమైన మాంసం మరియు గుడ్లను ఉత్పత్తి చేస్తుంది. రాజశ్రీ కోళ్ల మాంసం నాటుకోడి మంసంవలె రుచికరంగా ఉండటం వీటి యొక్క ప్రత్యేక లక్షణం. రాజశ్రీ కోళ్లు నాటు కోళ్ళతో పోలిస్తే త్వరగా మార్కెటింగ్ దశకు చేరుకుంటాయి. వీటి గుడ్లు ముదురు గోధుమ రంగులో ఉండటం చేత మార్కెట్లో మంచి గిరాకీ ఉన్నదని చెప్పవచ్చు.

## పెరటి కోళ్ల పెంపకంలో ముఖ్యమైన సూచనలు :

పెరటి కోళ్ళను పెంచుటకు, అత్యాధునిక వసతులతో పెడ్డును నిర్మించుకోవలసిన అవసరం లేదు. కోళ్లను ఎండ,వాన మరియు జంతువుల నుండి రక్షించుట కొరకు తక్కువ ఖర్చుతో నిర్మించిన షెడ్డు సరిపోవును. కోళ్ళను శాస్త్రీయ పద్ధతిలో పెంచడం ద్వారా రోగాలబారి నుండి కాపాడటమే కాకుండా వాటిలో పెరుగుదల మరియు గుడ్ల ఉత్పత్తి సామర్థ్యం పెంచవచ్చును. షెడ్డు యొక్క పొడవు తూర్పు - పడమరలుగా ఉండవలెను. తద్వారా కోళ్లను షెడ్డులో నేరుగా సూర్యరశ్మి పడకుండా కాపాడవచ్చు. చవకగా దొరికే కలప, వెదురు బొంగులు, గడ్డి మరియు తాటి ఆకులతో షెడ్డు పైకప్పును నిర్మించుకోవచ్చు.షెడ్డును కొంచెం ఎత్తైన ప్రదేశంలో ఉండునట్లు నిర్మించి పరిసర ప్రాంతాలలో నీరు నిలవకుండా చూసుకొనుట మంచిది.

షెడ్డు అడుగు భాగం (ఫ్లోర్) కాంక్రీట్ ఉపయోగించి నిర్మించుకోవలెను. ఈ విధంగా నిర్మించిన ఎడల షెడ్డును శుభ్రపరచుటకు మరియు ఎలుకలు, పందికొక్కులు షెడ్డులో ప్రవేశించకుండా ఆరికట్టవచ్చు. షెడ్డులోనకి తాజా గాలి ప్రసరించేటట్లు చూసుకోవాలి. తద్వారా షెడ్డులో చేడు వాయువులు (అమ్మోనియా) వెలువడకుండా చేయవచ్చు. షెడ్డు ఎత్తు ఇరువైపుల 7 నుండి 8 ఫీట్లు మధ్య భాగంలో 12 నుండి 14 ఫీట్లు ఉండి షెడ్డు పై కప్పు ఇరువైపుల ఏటవాలుగా ఉండునట్లు నిర్మించవలెను.

## బ్రూడింగ్ చేయు విధానం :



కోడి పిల్లలు పుట్టిన మొదటి 2-3 వారాల వరకు తమ శరీర ఉష్ణోగ్రతను నియంత్రించుకోలేవు కనుక కృత్రిమంగా వేడిమిని కల్పించ వలెను. బ్రూడింగ్ దశలో శాస్త్రీయమైన పద్దతులు పాటించనియెడల ఎక్కు వగా మరణాలు సంభవించును. బ్రూడింగ్ చేయు విధానం కొరకు పటంలో చూపిన విధంగా బ్రూడింగ్ వసతిని తయారు చేసుకోవాలి

బ్రూడింగ్ దశలో రాజశ్రీ కోళ్లకు మొదటి రెండు రోజులు మొక్కజొన్న రవ్వను బ్రూడర్ కింద పేపర్ మీద చల్లి దాణాకు అలవాటు పడునట్లు చేయవలెను. ఆ తదుపరి అన్నిరకాల పోషకాలతో కూడిన సంతులన దాణాను అందించవలెను. దాణా మరియు నీటి పాత్రలను ఒకదాని ప్రక్కన మరియొకటి బ్రూడర్ క్రింద అమర్చవలెను. బ్రూడింగ్ దశలో మార్కెట్లో దొరికే లేయర్ చిక్ ఫీడ్ వాడవచ్చు. బ్రూడింగ్ దశలో చేపట్టే యాజమాన్యంలో లోటుపాట్లకు అవకాశం ఇవ్వకుండా శాస్త్రీయ పద్ధతిలో పెంపకం చేసిన యెడల 0-6 వారాల వయసులో సంభవించే మరణాలను అరికట్టవచ్చు. ఈ దశలో వేయవలసిన టీకాలను వాటి వయసు రీత్యా విధిగా వేయవలెను.

## లిట్టర్ యాజమాన్యంలో తీసుకొవలసిన జాగ్రత్తలు :

డీప్ లిట్టర్ పద్ధతిలో అనగా కోళ్లను నేలపైన లిట్టర్ మెటీరియల్ పరచి పెంపకం చేసినపుడు లిట్టర్ నందు తేమ లేకుండా చూడవలెను. లిట్టర్ నందు తేమ ఎక్కువ అయిన యడల కాక్సీడియోసిస్ అను అంతర పరాన్నజీవ వ్యాధి సంభవించును. లిట్టర్ నందు తేమ చేరి ముద్దలు కాకుండా ఉంచుటకు క్రమం తప్పకుండా లిట్టర్ ను కలియబెట్టవలెను. లిట్టర్ నందు తేమను తగ్గించుటకు పొడి సున్నంను కలుపవచ్చు. వాడిన లిట్టర్ ను మరల వాడకూడదు.

## దాణా యాజమాన్యం :

కోళ్ళ పెంపకానికి అయే ఖర్చులో 70% వరకు ఒక్క దాణాకే ఖర్చు అవుతుంది. కాని పెరటి కోళ్ళ పెంపకానికి దాణా ఖర్చు తక్కువగా ఉండును. పెరటి కోళ్ళను పగటి వేళలలో ఇంటి పెరటిలో మరియు పచ్చిక బయళ్ళు, పొలాలలో దొరికే గడ్డి గింజలు, కీటకాలు, నత్తలు, చెదలు, మొదలగు వాటిని ఆహారంగా తీసుకొనును. కానీ వాణిజ్య సరళిలో ఎక్కువ మొత్తంలో మాంసం కొరకు నాటుకోళ్లను పెంచినపుడు మార్కెట్లో లభ్యమయ్యే లేయర్ దాణాను మొదటి 2 నెలల వరకు వాడి తదుపరి మార్కెటింగ్ దశ వరకు అనగా 3-4 నెలల వరకు కోళ్లను పాక్షిక సాంద్రతర పద్ధతిలో పగటి వేళలో బయటకి వదలవలెను. ఈ విధంగా చేయడం వలన దాణాకు అయ్యే ఖర్చును తగ్గించుకొని లాభాలు పొందవచ్చు. రాజశ్రీ కోళ్ళలో దాణా వినియోగ సామర్థ్యం 0-8 వారాలకు 1.5 కే.జి గాను మరియు 9 - 16 వారాలకు 3.5 - 4.0 కే.జిల వరకు ఉండును.

## స్థానికంగా దొరికే ముడిపదార్థాలతో దాణా తయారుచేయుట :

| క్ర.సం. | ముడిపదార్థం పేరు | కలపవలసిన పాళ్ళు |
|---|---|---|
| 1. | మొక్కజొన్న / సజ్జలు / రాగులు / జొన్నలు / నూకలు | 50 పాళ్ళు |
| 2, | వరి తవుడు / గోధుమ తవుడు / నూనె తీసిన వరి తవుడు | 20 పాళ్ళు |
| 3. | సోయామీల్ / వేరుశనగ చెక్క / ప్రొద్దుతిరుగుడు చెక్క / నువ్వుల చెక్క | 28 పాళ్ళు |
| 4. | విటమిన్ మరియు లవణ మిశ్రయం | 2 పాళ్ళు |

## ఆరోగ్య సంరక్షణ మరియు యాజమాన్యం :

పెరటి కోళ్ళను ఆరోగ్య వంతంగా, వ్యాధులు రాకుండా ఉండుటకు వాటికి సకాలంలో వ్యాధి నిరోధక టీకాలను వేయవలెను. పెరటి కోళ్ళకు వచ్చే వ్యాధులలో కొక్కెర వ్యాధి, మారెక్స్ వ్యాధి, గంబోరో వ్యాధి మరియు అమ్మ తల్లి వంటి వైరల్ వ్యాధులు ముఖ్యమైనవి. పెరటి కోళ్ళను బాహ్య మరియు అంతర పరాన్నజీవుల నుండి కాపాడుటకు ప్రతి రెండు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందులను వాడవలెను. పెరటి కోళ్లలో పైన తెలిపిన వ్యాధులే కాకుండా కాక్సిడియోసిన్, సాల్మోనెల్లోసిస్, కోరైజా మొదలగు సూక్ష్మజీవుల వల్ల కలిగే వ్యాధులు కూడా సోకే ఆస్కారం ఉంది. పెరటిలో పెంచే కోళ్లకు ఈ క్రింద సూచించిన టీకాల ప్రణాళికను పాటించవలను.